quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 197 | సోమవారం, ఏప్రిల్ 08 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# ఆకాశంలో అద్భుతం..

## 54 ఏళ్ల తర్వాత.. ఉగాది ముందు రోజున సుదీర్ఘ సూర్యగ్రహణం



**హైదరాబాద్ క్విక్ టుడే :** 2024-25 తెలుగు పంచాంగం ప్రకారం.. ఈ ఏడాది ఏప్రిల్ 9వ తేదీన మంగళవారం రోజు ఉగాది. ఆరోజు నుంచే శ్రీ క్రోధి నామ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నాం. తెలుగు వారి 60 సంవత్సరాల్లో ఇది 38వది. అయితే.. ఉగాది ముందు రోజు అంటే ఏప్రిల్ 8న సోమవారం రోజున సంపూర్ణ సుదీర్ఘ సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఇలాంటి సంపూర్ణ సుదీర్ఘ సూర్యగ్రహణం 54 ఏళ్ల క్రితం ఏర్పడినట్టుగా.. ఖగోళ శాస్త్రవేత్తల నివేదిక ప్రకారం తెలుస్తోంది. అంటే.. 1970లో ఇలాంటి సూర్యగ్రహణం ఏర్పడిందని సమాచారం.

2024: ఏప్రిల్ 9వ తేదీ మంగళవారం రోజున ఉగాది పర్వదినం కాగా.. శ్రీ క్రోధినామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. అయితే.. ఉగాది ముందు రోజు అంటే.. సోమవారం (ఏప్రిల్ 8 తేదీన) 2024 ఏడాదిలో మొట్టమొదటి సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇలాంటి సంపూర్ణ సూర్యగ్రహణం 54 ఏళ్ల తర్వాత మళ్లీ ఏర్పడుంతోందనని ఖగోళ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. గతంలో.. 1970లో చివరిసారిగా ఇటువంటి సూర్యగ్రహణం సంభవించినట్టు నివేదికల ద్వారా తెలుస్తోంది.అయితే.. అసలు విషయం ఏమిటంటే.. ఈ సంపూర్ణ సూర్యగ్రహణం భారతదేశంలో కనిపించదు. ఈ అరుదైన సూర్యగ్రహణం ఏర్పడే సమయానికి మన ఇండియాలో రాత్రి అవుతుంది. దీంతో.. సూర్యగ్రహణ ప్రభావం దేశంపై ఉండదు. ఇతర దేశాల్లో మాత్రం.. సుదీర్ఘంగా ఏడున్నర నిమిషాల పాటు పగటిపూటే చిమ్మ చీకట్లు అలుముకుంటాయి.కాగా.. ఈ అద్భుతం మెక్సికో పసిఫిక్ తీరం నుంచి ప్రారంభమై.. అమెరికా సంయుక్త రాష్ట్రాల గుండా ప్రయాణించి, తూర్పు కెనడాలో ముగుస్తుందని చెప్తున్నారు. ఆ ప్రాంతాల్లోని మిలియన్ల మందికి ఈ గ్రహణం దృశ్యాలు కనిపించనున్నాయి. ఈ గ్రహణం ఏప్రిల్ 8న మధ్యాహ్నం 2 గంటల12 నిమిషాలకు ప్రారంభమై.. ఏప్రిల్ 9న మధ్యాహ్నం 2 గంటల 22 నిమిషాలకు ముగియనున్నట్టు చెప్తున్నారు. అయితే.. గ్రహణం గరిష్ఠ వ్యవధి 4 గంటల 28 సెకన్లు. కాగా.. ఇది 2017లో ఏర్పడిన సూర్యగ్రహణం కంటే రెట్టింపు సమయం కావటం గమనార్హం.మరోవైపు.. ఈ గ్రహణం కనిపించే.. 115 మైళ్ల వెడల్పుగల కారిడార్‌లో సుమారు 44 మిలియన్ల మంది నివసిస్తున్నట్టు అంచనా. మజాట్లాన్, మెక్సికో నుంచి న్యూఫౌండ్ ల్యాండ్ వరకు, అలాగే యూఎస్ఐలోని ఎక్కువ ప్రాంతాల ప్రజలకు ఈ అద్భుతాన్ని చూసే అవకాశం లభించనుంది.

### ఆ ఉద్దేశమే లేనప్పుడు.. ఈ నాటకాలు

# ఎందుకు రాహుల్ జీ

## కేటీఆర్ సూటి ప్రశ్న



**హైదరాబాద్ క్విక్ టుడే :** లోక్ సభ ఎన్నికలు దగ్గరపడు తున్న నేపథ్యంలో.. తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌లోని సిట్టింగులు ఒక్కొక్కరిగా కాంగ్రెస్ బాట పడుతుండగా.. ఈరోజు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే.. ఇదే విషయంపై స్పందించిన కేటీఆర్.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. ఓవైపు లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుంటే.. మరోవైపు బీఆర్ ఎస్ పార్టీలోని నేతలు ఒకరి తర్వాత ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగులు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. తాజాగా భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా తనదైన శైలిలో స్పందించారు.కాంగ్రెస్ పార్టీది పూర్తిగా ద్వంద్వ నీతి అని.. కేటీఆర్ విమర్శించారు. తాజాగా విడుదల చేసిన జాతీయ మేనిఫెస్టోలో రాజ్యాంగ పరిరక్షణ అనే చాప్టర్‌లోని 13వ పాయింట్ గురించి కేటీఆర్ ప్రస్తావించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీకి వెళితే వెంటనే అనర్హతకు గురయ్యేలా చట్ట సవరణ చేస్తామని చెబుతున్న కాంగ్రెస్.. తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేకి ఏకంగా ఎంపీ టికెట్ కేటాయించిందంటూ దుయ్యబట్టారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మరీ కాంగ్రెస్‌లో చేర్పించుకుంటోందని కేసీఆర్ విమర్శించారు. గెలిచే అంత వరకు ఒక మాట... గెలిచాక ఇంకో మాట.. ఇదే కాంగ్రెస్ రీతి.. నీతి అంటూ దుమ్మెత్తిపోశారు. బీజేపకి కాంగ్రెస్‌కి తేడా ఏంటో అని ప్రశ్నించారు. మేనిఫెస్టోల్లో చెప్పిన అంశాలు అమలు చేసే ఉద్దేశం లేనపుడు ఎందుకీ నాటకాలు రాహుల్ గాంధీ అంటూ సూటి ప్రశ్నలు సంధించారు కేటీఆర్.

ఈ ట్వీట్‌కు తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరిన ఫొటోను కూడా కేటీఆర్ జత చేశారు. అయితే.. తెల్లం వెంకట్రావు ఇప్పటికే పలు కాంగ్రెస్ సభల్లో పాల్గొనగా.. ఆయన పార్టీలో చేరటం ఖాయమేనని వార్తలు ప్రచారమయ్యాయి. కాగా.. దానిపై ఏమాత్రం స్పందించిన తెల్లం.. డైరెక్టుగా కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు.

# తెలంగాణకు చల్లని కబురు చెప్పిన ఐఎండీ..!



**హైదరాబాద్ క్విక్ టుడే :** తెలంగాణకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. వచ్చే నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు వర్షాలు పడడంతో ఉపశమనం పొందే అవకాశం ఉంది. వానలతో ఉష్ణోగ్రతలు కూడా తగ్గుతాయని వివరించింది. వివిధ జిల్లాల్లో గురువారం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. సోమవారం నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. పలు చోట్ల వడగళ్ల వానకు ఛాన్స్ ఉందన్నారు. మంగళవారం నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, జనగామ, మహబూబాబాద్, ములుగు, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలో ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం ఉంది. రంగారెడ్డి,వికారాబాద్, మల్కాజిగిరి, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ తో పాటు హైదరాబాద్ లో కూడా తేలిపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో శనివారం ఎండలు మండిపోయాయి. ఆదివారం కాస్త ఎండ తక్కువ అయినప్పటికీ.. వేడితో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వానలు పడితే ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈసారి ఏప్రిల్, మే నెలల్లో భారీగా ఎండలు ఉంటాయని చెప్పింది. ఎండ వేడి కారణంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఎన్డీఏ కూటమికి 4000 సీట్లు!:

## ప్రధాని మోడీ పాదాలను తాకిన సీఎం నితీష్ కుమార్!!



**పాట్నా:** బీహార్ రాష్ట్రంలోని నవడా ప్రాంతంలో బీజేపీ, జేడీయూ సంయుక్తంగా నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ర్యాలీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ సభలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన ప్రసంగం చేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పక్కన కూర్చున్నారు. ఆ తర్వాత ఇద్దరూ మాట్లాడుకున్నారు. అదే సమయంలో సీఎం నితీష్ కుమార్ ప్రధాని మోడీ పాదాలను తాకినట్లు కనిపించింది. దీంతో ఈ దృశ్యాలు వైరల్ అయ్యాయి. అంతకుముందు నితీష్ కుమార్ మాట్లాడుతూ.. 400కు బదులు ఎన్డీఏ కూటమికి 4000లకుపైగా సీట్లు వస్తాయన్నారు. ఆ తర్వాత వెంటనే సర్దుకుని 400 అని చెప్పారు. అయితే, 4వేల సీట్ల వస్తాయన్న వీడియోను వైరల్ చేస్తూ ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు. అంతేగాక, సీనియర్ సీఎం అయిన నితీష్ కుమార్ ప్రధాని మోడీ పాదాలను తాకాల్సిన అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆయన వైఖరిపై మండిపడుతున్నారు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ ఖాయమంటున్న బాలకృష్ణ నితీశ్ కుమార్.. ప్రధాని మోడీ పాదాలను తాకడం సిగ్గుచేటని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ అన్నారు. ఈరోజు నితీష్ కుమార్ ప్రధాని మోడీ పాదాలను తాకిన ఫొటో చూశాను. మాకు సిగ్గుగా అనిపించింది. ఆయనకు ఏమైంది? నితీశ్ కుమార్ మా కాపలాదారు. నితీశ్ అంత అనుభవం ఉన్న సీఎం మరొకరు లేరు. ఆయన ప్రధాని మోడీ పాదాలను తాకుతున్నారు అని మండిపడ్డారు.

# మాధవీలతపై ప్రధాని ప్రశంసలు..

## ఆమె చర్చను అందరూ చూడాలన్న మోదీ



**హైదరాబాద్ క్విక్ టుడే :** హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఎంఐఎం అధినేత ఓవైసీపై పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి మాధవీలతపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఆమె ఓ జాతీయ ఛానెల్ కార్యక్రమం చర్చలో పాల్గొనగా.. ఆ లింక్ ట్విట్టర్‌లో షేర్ చేసిన ప్రధాని మాధవీలత మాటలు ఎంతో తార్కికంగా ఉన్నాయని కొనియాడారు. హైదరాబాద్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురింపించారు. ఇటీవల ఆమె ఓ జాతీయ టీవీ ఛానెల్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమం యూట్యూబ్ లింక్‌ను తన ట్విట్టర్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన ప్రధాని.. మాధవీలతపై ప్రశంసలు కురిపించారు. 'మాధవీలతా జీ... మీ 'ఆప్ కీ అదాలత్' ఎపిసోడ్ అద్భుతంగా ఉంది. చాలా కీలకమైన అంశాలను మీరు ఇందులో ప్రస్తావించారు. అవి ఎంతో తార్కికంగా ఉన్నాయి. మీకు నా శుభాకాంక్షలు' అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే ఈ ఎపిసోడ్ పునఃప్రసారాన్ని అందరూ చూడాలని ప్రజలకు సూచించారు. ఆ కార్యక్రమంలో ఎంతో విలువైన సమాచారం ఉందని ప్రతి ఒక్కరూ మిస్ కాకుండా చూడాలని ప్రధాని అన్నారు.మోదీ ట్వీట్‌కు మాధవీలత స్పందించారు. ఉన్నది ఉన్నట్లు చెప్పే అలవాటు మీ నుంచే వచ్చిందని ట్వీట్ చేశారు. 'మోదీ జీ నిజం నిర్భయంగా చెప్పే ధైర్యం నాకు మీ నుంచే వచ్చింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది మా స్ఫూర్తి. దేశం అంతా కలిసి ముందుకు వెళ్తేనే ప్రగతి సాధిస్తాం అని మీరు ఇచ్చిన మార్గాన్ని చివరి శ్వాస, చివరి ఊపిరి వరకు మేము పాటిస్తాం హమ్ సబ్ మోడీ పరివార్.' అని రీట్వీట్ చేశారు.విరించి ఆసుపత్రికి ఛైర్ పర్సన్ అయిన మాధవీలత ఎలాంటి పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా రాజకీయాల్లోకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఆమె పొలిటికల్‌గా ఇన్ యాక్టివ్. అనుహ్యంగా హైదరాబాద్ బీజేపీ అభ్యర్థిగా మాధవీలతను అదిష్ఠానం ప్రకటించింది.



# కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఖరారు..

**సికింద్రాబాద్ క్విక్ టుడే :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అధిష్ఠానం దాదాపు ఖరారు చేసింది. మూడు దశాబ్దాలుగా తమ అడ్డాగా.. మార్చుకున్న సాయన్న కుటుంబానికి మరోసారి అవకాశం ఇచ్చింది బీఆర్ఎస్ నాయకత్వం. సాయన్న ఇంకో కుమార్తె నివేదితకు ఈసారి టికెట్ ఇవ్వాలని గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయించారు. మరో రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే.. ఈసారి కూడా సింపథీ సెంటిమెంట్ వర్కవుటవుతుందా..? యువ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో అనివార్యమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థిని అధిష్ఠానం దాదాపు ఖరారు చేసింది. ముందు నుంచీ.. దివంగత నేత సాయన్న అడ్డగా మారిన కంటోన్మెంట్ స్థానంలో.. ఈసారి కూడా ఆయన కుటుంబానికే టికెట్ ఇచ్చేందుకు గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయించుకున్నారు. ఈ మేరకు.. కంటోన్మెంట్ నియోజకవర్గ నేతలతో ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో కేసీఆర్ సమావేశమై సమీక్షించారు.



# తుక్కుగూడ జనజాతర సభపై

## రాహుల్ గాంధీ స్పెషల్ ట్వీట్

**న్యూఢిల్లీ క్విక్ టుడే :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. శనివారం సాయంత్రం నిర్వహి ంచిన రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ సభ విజయవంతం కావడంపై స్పందించారు. తుక్కుగూడ జన జాతరసభ తనకు సంతోషాన్ని ఇచ్చిందని రాహుల్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా వీడియో విడుదల చేశారు. చాలా మంది జనం హాజరైన సభలో మేనిఫెస్టో విడుదల చేయడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజల గళమని, మేనిఫెస్టోకి సంబంధించి తమ తమ అభిప్రాయాలు సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకోవాలని సూచించారు.. "నేను గత రాత్రి 12:30 గంటలకు ఈ వీడియో చేసాను, కానీ పోస్ట్ చేయడం చాలా ఆలస్యమైందని నా బృందం భావించింది సందేశం ఇప్పటికీ సంబంధితంగా ఉన్నందున నేను ఇప్పుడే పోస్ట్ చేస్తున్నాను

## మేడ్చల్ నియోజకవర్గంలో

# బీఆర్ఎస్ కు బిగ్ షాక్

**భారీగా కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు**

**సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో**

**కాంగ్రెస్ కండువా కప్పుకున్న బీఆర్ఎస్ నేతలు**

**టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో చేరిక**









**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** మేడ్చల్ నియోజకవర్గంలోని పలు కార్పొరేషన్లు, మండలాల నుంచి ప్రజాప్రతినిధులు కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు అకర్షితులై టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతించారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బీఅర్ఎస్ పార్టీ మునిగిపోయె నావలాంటిదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేసీఆర్, కేటీఅర్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాల అమలు చేయడంతో ముందుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 12 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అంతేకాకుండా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఅర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి 5 మంది కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, భూక్య సుమన్, సీసా వెంకటేష్ గౌడ్ , మోదుగు శేఖర్ రెడ్డి ఉన్నారు. వీరితోపాటు కీసర ఎంపీపీ ఇందిరా లక్ష్మీ నారాయణ, చౌదరిగూడ మాజీ సర్పంచ్ బైరి రాములు గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నుంచి ముగ్గురు కౌన్సిలర్లు, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు సహా పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్‌లో చేరారు.



## మహనీయుల విగ్రహాలు కనిపించకుండా

# కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు ఎత్తివేయాలి

**షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల జగన్ కుమార్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7.(క్విక్ టుడే) :** మహనీయుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాలు కనిపించకుండా అక్రమ గోడ నిర్మాణాన్ని ఎత్తివేయాలని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల జగన్ కుమార్ డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడు సంవత్సరాల క్రితం చర్లపల్లి గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ చర్లపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కుల దుర అహంకారంతో పొద్దు పొద్దున్నే అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ముఖం మేము చూడాలా వాటిని తీసివేయాలని జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగిందన్నారు. కలెక్టర్ ఒప్పుకోకపోవడంతో బొ్డ్రాయి అనే సాకుతో బొడ్రాయి నిర్మాణం చేసి మహనీయుల విగ్రహాలు కనిపించకుండా 15 ఫీట్ల ఎత్తున అక్రమ కూడా నిర్మాణం చేయడానికి రెండు పిల్లర్లు వేయడం ఇది దుర్మార్గమైన చర్య అని వెంటనే అక్రమంగా నిర్వహించే గోడని నిర్మాణాన్ని ఆపివేయాలని మహనీయుల విగ్రహం కనిపించకుండా కుట్రపన్నిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని జిల్లా డిఎస్పీ,కలెక్టర్ ని కలిసి మాట్లాడారు. అక్రమ నిర్మాణాలు ఆపనీడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్,మాల మహానాడు రాష్ట్ర నాయకులు రేఖల సైదులు,బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి,టిఆర్ఎస్వి నాయకులు తెలంగాణ సోషలిస్ట్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ల ప్రసాద్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ దళిత సంఘం అధ్యక్షులు పెరిక అంజయ్య,స్వేరోస్ జిల్లా నాయకులు స్వేరోస్ జిల్లా నాయకులు బొజ్జ పాండు వేణు, చర్లపల్లి గ్రామ నివాసులు ఏర్పుల శేఖర్ బొజ్జరాజు కట్టెల కుమార్ సుధీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476



## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నూతన గృహప్రవేశానికి హాజరైన గుత్తా

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7. (క్విక్ టుడే ) :** బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో -12 లో రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నూతన గృహప్రవేశం , చండి యాగం, సుదర్శన హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , ఎమ్మెల్సీ ఎమ్ యస్ ప్రభాకర్ రావు హాజరయ్యారు.

## వృద్ధాశ్రమంలో అల్పాహారం, మజ్జిగ పంపిణీ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7 (క్విక్ టుడే ) :** జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అహ్మద్ మునీర్ జన్మదినం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు నల్లగొండ జిల్లా జనయే త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు గాదె నరసింహ మాట్లాడుతూ నిరుపేదల కడుపులు నింపడానికే డాక్టర్ మునీర్ ఫౌండేషన్ స్థాపించాడని తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మంది కి ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేసి ఆదుకున్నారని అన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జాజాల కృష్ణ, వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు పిచ్చమ్మ, ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ, ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ జన్మదినం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు నల్లగొండ జిల్లా జనయే త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు గాదె నరసింహ మాట్లాడుతూ నిరుపేదల కడుపులు నింపడానికే డాక్టర్ మునీర్ ఫౌండేషన్ స్థాపించాడని తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మందికి ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేసి ఆదుకున్నారని అన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జాజాల కృష్ణ, వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు పిచ్చమ్మ, ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ, ఉదయ్ కిరణ్, పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**చెన్నూర్, ఏప్రిల్ 07.క్విక్ టుడే న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని పెంచల శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గని ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పెంచల శ్రీధర్, కార్యదర్శిగా తూండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా తూర్పటి వెంకటేష్ ఎన్నికయారు. ఎన్నికైన సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా హ్యాండ్ బాల్ పోటీల నిర్వహణకు కృషి చేస్తామన్నారు.

## రాహుగాంధీ ప్రధాని కావడం ఖాయం

**చెన్నూర్, ఏప్రిల్ 07. క్విక్ టుడే న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందినీ అధిక స్థానాలు కైవసం చేయూకుంటుందనీ 2024 లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అని చెన్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల బాప గౌడ్ అన్నారు. తుక్కు గూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర లో రాహుల్ గాంధీ ఎన్నికలు మ్యానిపేస్ట్ ప్రకటించిన సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందినీ ఆయన అన్నారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనలో అందరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్టంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా పాతణమైనది బీజేపీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పోటీ ఉంటుందినీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నాడని ఆయన పాలన లో అధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుంటుందని కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రధానమంత్రి గా రాహుల్ గాంధీ అవుతారని చెన్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల బాప గౌడ్ అన్నారు.



# పూలే అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయండి

**ఏప్రిల్ 13న ఎం వి ఎన్ ట్రస్ట్ భవనంలో రక్తదాన శిబిరంలో పాల్గొనండి**

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పిలుపు**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 7. (క్విక్ టుడే ) :** మహానీయుల జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ 13న స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఎంవీన్ ట్రస్టు భవనంలో ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం సెమినార్ జరుపుతున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవనంలో సెమినార్ కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతులు కలవు. ఈ సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించి నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు రక్త దానము చేయనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ ముఖ్యఅతిథిగా అంబటి నాగయ్య సామాజిక విశ్లేషకులు, రక్తదాన శిబిరం ప్రారంభకులు డాక్టరు ధరణిధర్, అతిధులుగా టీఎస్జీవోఎస్ జిల్లా ప్రెసిడెంట్ సెక్రటరీ మురళి, శేఖర్ రెడ్డి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడ్ల సైదులు వివిధ సామాజిక సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. 77 ఏళ్ల స్వాతంత్రం దళిత ప్రజల స్థితిగతులు నేడు మతోన్మాద ప్రభావాలు అంశంపై సెమినార్ ఉంటుం దని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛ సమాన త్వం లుగా జీవించే హక్కుకు భంగం కలిగించే పరిస్థితులు కనపడుతున్నాయని అన్నారు. సమస్త ప్రజల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు. ముఖ్యంగా దళితులు గిరిజనులు మైనారిటీలు అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పాలకులు పూనుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ ఒళ్ళు రవీందర్ నాయకులు రవి, సుదర్శన్ ,ప్రభాకర్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సింగిరెడ్డి పద్మారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



**బోడుప్పల్, క్విక్ టుడే :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా డివిజన్ నాయకులు, మహిళలు సింగిరెడ్డి పద్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు డివిజన్ ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని , కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా తనను ఆశీర్వదించాలని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని వివిధ కాలనీలా అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై అనర్హత వేటు వేయాలి

**పార్టీ మారే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండి అన్న రేవంత్ రెడ్డిని ఏరాయితో కొట్టాలి**

**కాంగ్రెస్ తీరుపై విరుచుకుపడిన మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు**



**పినపాక, ఏప్రిల్ 7, (క్విక్ టు డే న్యూస్) :** కన్నతల్లి పాలు తాగి రొమ్ము పై గుద్దినట్లు భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కెసిఆర్ దీవెనలతో పార్టీ టికెట్ తీసుకొని ఎమ్మెల్యేగా గెలిచి వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరడం పై పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడమే నని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విరుచుకుపడ్డారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు హాజరుకావడాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. క్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. స్పీకర్ చర్యలు తీసుకోకుంటే న్యాయపరంగా కోర్టులోనే తేల్చుకుంటాం అని అన్నారు. బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లో చేరడం పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లేనని అన్నారు. తెల్ల వెంకట్రావు రాజీనామా చేసి పార్టీ మారాలి. లేదంటే స్పీకర్ ఎమ్మెల్యే పై అనర్హత వేటు వేయాలి అని అన్నారు. ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో చేరుతున్న ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండని పిలుపునిచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పుడు దేనితో కొట్టాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండలంలోని పెద్దపడిశాల గ్రామ బిఅర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు నోముల సోమనర్సయ్య కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఆలేరు ఎం ఎల్ ఎ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆయన తండ్రి నోముల సోమయ్య దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య చిత్ర పటానికి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలిల్, మాజీ జడ్పీటీసీ మందడి రామ క్రిష్ణ రేడ్డి, పురుగుల మల్లేష్, పెద్దపడిశాల బిఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల నాగరాజు,ప్రమోద్, సోమనర్సయ్య, దుర్గయ్య, రమేష్, చంద్రయ్య, కుమార్, పాల్గొన్నారు.

# భువనగిరిలో ఎగిరేది గులాబీ జెండే

**పార్లమెంట్ ఎన్నికలపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్ రెడ్డి**

**గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్, బిజేపిలపై హట్ కామెంట్స్**

**రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచింది**

**రైతుబంధు నగదు వేయలేదు.. ఎప్పటి వరకు ఇస్తారో స్పష్టత లేదు**

**ఆర్భాటంగా ధాన్యం కేంద్రాలు ప్రారంభం**

**రైతులకు క్వింటాకి రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్న**

**రైతుబీమా, రూ. 2 లక్షల రుణ మాఫీ లేదు**

**పంటలు ఎండిపోయినా రైతులకు ప్రభుత్వ భరోసా ఏది?**

**గుండాల, క్విక్ టుడే :** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై ఎగిరేది గులాబీ జెండాయేనని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆమె మాట్లాడారు. రాష్ట ప్రభుత్వం హంగు ఆర్భాటాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబించి వారం రోజులు దాటినా నియోజకవర్గ వ్యాప్తంగా ఓక్క బస్తా కూడా కాంట వేయలేదన్నారు. త్వరగా తూకాలు స్టార్ట్ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట వ్యాప్తంగా రైతుల పంటలు ఎండిపోతే ముఖ్యమంత్రి, మంత్రులు



ఎంతమంది రైతులను పరామర్శించారని నిలదీశారు. రాష్ట వ్యాప్తంగా సమీక్ష సమావేశాలు పెట్టి పంట నష్టం అంచనా వేశారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే మొద్దు నిద్ర వీడి పంట ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని కోరారు. రైతులకు రైతుబంధు ఎకరానికి సంవత్సరానికి రూ.15000 , రైతు బీమా రూ. 5 లక్షలు, రైతులకు ఇస్తానన్న బోనస్ క్వింటాల్ కి రూ.500 , రుణమాఫీ రూ. 2 లక్షలు ఎటుపోయాయని మండిపడ్డారు. రుణమాఫీ డిసెంబర్ 9 న చేస్తామని ఇప్పటి వరకు ఎందుకు చేయలేదో చెప్పాలని నిలదీశారు. రైతులకు సక్రమంగా కరెంటు ఇవ్వలేదని, లోఓల్టేజీ సమస్యతో ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ మోటార్లు కాలిపోయి రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని, పదేళ్ల కాలంలో తొలిసారిగా నీళ్లు అందక పంటలు ఎండిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రైతులకు ఇంత నష్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రైతులు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలని కోరారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులు పండించిన వడ్లు కొనని చెప్పిందని, ఆ పార్టీ ఇప్పుడు తెలంగాణ రైతుల ఓట్లు ఎందుకు అడుగుతుందన్నారు. తెలంగాణ రైతులు బిజేపికి ఎందుకు ఓట్లు ఎస్తారు అని నిలదీశారు. గతంలో నేను ఎం ఎల్ ఎ గా ఉన్నప్పుడు నవాబుపేట రిజర్వాయర్ నుండి కాలువల ద్వారా గుండాల మండలానికి అధికారులను సమన్వయ పరుస్తు సాగు నీరు అందించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఎం ఎల్ ఎ గుండాల మండలానికి సాగునీరు ఇవ్వడంలో అధికారులను సమన్వయ పరిచి విఫలం అయ్యాడని తెలిపారు. ఇకనైనా నవాబుపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి సాగునీరు ఇచ్చి గుండాల మండల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రైతాంగం, తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అద్యక్షుడు ఎండి ఖలిల్, ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, ఎపిటిసి కుంచాల సుశీల అంజిరెడ్డి, మందడి రామకృష్ణా రెడ్డి, పురుగుల మల్లేష్, రంగారెడ్డి, బబ్బురి సుధాకర్, మద్దుల బాల్ రెడ్డి, దుడుక ఉప్పలయ్య, బిక్షం, సైదులు, యాదగిరి, యాదయ్య, కిష్టయ్య, పడిషరాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో కాంగ్రెస్‌ను గెలిపించండి

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తోడు దొంగల్లా బిజెపి, బిఆర్ఎస్ లు తిరుగుతున్నాయని విమర్శించారు. పదేళ్లు సిఎంగా పనిచేసిన కెసిఆర్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కెసిఆర్ భాషను చూసి ప్రజలే తిరుగబడతారన్నారు. అసెంబ్లీకి రాని వ్యక్తి.. జిల్లాల బాట పట్టారని మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో నియంతృత్వ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పొన్నం అన్నారు. రాష్ట్రంలో అన్ని ఎంపి స్థానాలను కాంగ్రెస్ గెలవాలన్నారు. ప్రజాప్రభుత్వాన్ని తెలంగాణ ఏర్పాటు చేశామని? ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో దేశంలో మార్పునకు శ్రీకారం చుట్టబోతోందని మంత్రి పొన్నం అన్నారు.

# మృతుని కుటుంబానికి సాయం అందించిన రేగు సిద్ధులు



**రాజాపేట,ఏప్రిల్ 7**
ఇటీవల కాలంలో రాజపేట మండల కేంద్రంలో మృతి చెందిన సామల దత్తాత్రి కుటుంబానికి రేగు సిద్ధులు ఆదివారం 50 కేజీల బియ్యం అందజేసారు . ఈ కార్యక్రమంలో సంధిల భాస్కర్ గౌడ్ , రేగు శ్రీశైలం, హరిబాబు ,పెంట సత్యం ,శంకరయ్య, సట్టు సిద్ధులు, బాలయ్య, రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి పద్మశాలి నిత్యన్న దాన సత్రం ధర్మకర్త ను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్



**రాజపేట,ఏప్రిల్ 7** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రంము నూతన ధర్మకర్తగా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వైస్ చైర్మన్ శ్రీ రాచకొండ స్వామి నీ నూతన ధర్మకర్తగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం అయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి చేనేత శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడిపల్లి శ్రవణ్ కుమార్, రఘునాథపురం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య ,జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి చిన్న గౌరాయపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ గంజి పాండురంగం మరియు పద్మశాలి కుల బాంధవులు తదితరులు ఘనంగా చేనేత శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచకొండ స్వామి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన వారందరిని అభినందించారు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రంము ధర్మకర్తగా రాజపేట మండలం రఘునాథపురం గ్రామం నుండి నూతనంగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని సత్రం తరపున పద్మశాలి కులస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించేందుకు మరియు సత్రం అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు నమ్మకంతో నియమించిన సభ్యులకు కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ పద్మశాలి సంఘం నాయకులు కుల బాంధవులందరికీ మరియు గ్రామ ప్రముఖులకు ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అందరికీ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈ సందర్భంగా శ్రీ లక్ష్మినరసింహస్వామివారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం



**తుర్కపల్లి ఏప్రిల్ 07** రాష్ట్ర ప్రభుత్వం లిగాయత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని తుర్కపల్లి మండల వైస్ ఎంపీపీ మహాదేని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మాదాపూర్ లో వీరశైవ లింగ బలిజ సంఘం కులస్తుల అందరి సమక్షంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప పరిణామమని కార్పొరేషన్ ఏర్పాటు చేసి మమ్మల్ని గుర్తించడందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో మహదేవుని ప్రభులింగం, కడియాల అశోక్ కుమార్, మహాదేవుని బాల్ లింగం, మహదేవుని అశోక్ కుమార్, కడియాల లింగం, మహదేవుని శివకుమార్ , కడియాల కుమార్, మహదేవుని ఉపేందర్ , కడియాల నాగులు, ఉప్పు శేఖర్, కడియాల ప్రవీణ్ కుమార్, మహాదేవుని భాను ప్రకాష్ ,కీల శేఖర్, రెయిన్ రేణుక రాజేష్, కడియాల వినోద్, నవీన్, దీపక్, గంధం నాగరాజు, లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మునీర్ మజీద్ సదర్ గా బురాన్



**తుర్కపల్లి ఏప్రిల్ 07** తుర్కపల్లి మండల కేంద్రంలో గల మజీద్ ఏ మునీర్ లో ఆదివారం మజీద్ సదర్ గా బురాన్, అమీనా మజీద్ సదర్ గా గౌస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మజీద్ అభివృద్ధి కోసం ధనవంతు సహాయ సహకారాలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ యాకూబ్ జహంగీర్, గౌస్, గోరేమియా, యూసుఫ్, సలీం, ముస్తఫా ,ఇస్మాయిల్, మహబూబా అలీ, అశ్వక్, షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి కుండలతో ఆరోగ్యం

## ఎమ్మెల్యే కు మట్టి కుండను బహుకరించిన కుమ్మరి సంఘం నాయకులు



**ఏప్రిల్ 07** మట్టి కుండలతో ఆరోగ్యంగా ఉండవచ్చునని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని తుర్కపల్లి మండల కుమ్మరి సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు మట్టి కుండను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,...కుమ్మర్ల కుల వృత్తి పాత్రలు ఉగాది పచ్చడి మట్టి కుండ,కూజా,వాటర్ బాటిల్ ను బహుకరించారు.
కుమ్మర్లకు ఉన్న ఫెడరేషన్ ను,కార్పొరేషన్ గా మార్చాలని,కుమ్మర్ల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరుకుంటూ కుమ్మర్ల కుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. కుమ్మరి కులాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం చేకూరాలని కోరారు. మండల కేంద్రంలో కుల సంఘానికి స్థలం కేటాయించి,భవనం నిర్మించాలని,ప్రతి గ్రామంలో కుండలు కాల్చుకోడానికి ఆధునిక ఆములు సమకూర్చలని,అన్ని విధాలుగా కుమ్మర కులాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ అన్ని కులాలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని,కుమ్మర్లకు తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య, మండల కమిటీ సభ్యులు జీవిలికపల్లి శ్రీనివాస్, దేవరుప్పుల బాలయ్య,జీవిలికపల్లి ఆంజనేయులు, నాగాయపల్లి శివరాములు, జాగిల్లపురం సత్యనారాయణ, సత్య, కరుణాకర్, దేవరుప్పుల మల్లేష్, కొలనుపాక కొండల్,ఇంద్రపాల కృష్ణ,బాల్ రాజ్, తీగుళ్ల బాలక్రిష్ణ, జీవిలికపల్లి రాజు,మహేష్,రాములు,కనకయ్య, నర్సింహులు, దశరథ, బాలయ్య,రామచంద్రయ్య ఆయా గ్రామాల కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకృష్ణ సాయి మందిరంలో నూతన సంవత్సర పంచాంగం పూజలు ఆవిష్కరణ పంపిణీ







**రాజాపేట, ఏప్రిల్ 7**
అత్యంత మహిమగల, అతి పురాతన, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన శ్రీ క్రోధనామ నూతన సంవత్సర పంచాంగం కు ఆదివారం ప్రత్యేక పూజలుఆవిష్కరణ పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పంచాంగం లకు ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలన, కలశపూజ, శ్రీ వాసవి అమ్మవారికి, శ్రీరామచంద్రమూర్తికి, ఇతర దేవత మూర్తులకుప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పంతులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, బల్ల దామోదర్, రాపోలు రామచంద్రారెడ్డి, భాగ్యలక్ష్మి, డాక్టర్ భోగ జ్ఞానేందర్, సోమసాని రాజమల్లయ్య, నంగునూరు కృష్ణమూర్తి, నమిల మహేందర్ గౌడ్, బిర్రు శ్రీనివాసులు, ఉప్పల సిద్ధి లింగం, చట్లపల్లి శ్రీధర్, బెజగం లింగమూర్తి, ఇమ్మడి శ్రీనివాసులు, రవీందర్, నమిల బాలకృష్ణ, ధూప దీప నైవేద్యం రాజపేట మండల అర్చక సంఘం అధ్యక్షులు శంకు భద్రప్ప, మండలంలోని ఇతర అర్చకులు, బిర్రు సురేష్, సంగం మల్లేశం, బుడమ్మ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, మా శెట్టి శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, నంగునూరు రాజేశ్వర్, పెద్ది సంతోష్ కుమార్, నాళ్ల శేఖర్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం నాగభూషణం, గోవిందు, ఎక్కడ దేవి వెంకటేశ్వర్లు, ఉప్పల రమేష్ కుమార్, మండలంలోని వివిధ గ్రామాల పెద్దలు అర్చకులు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజలకు శ్రీ రామకృష్ణ సాయి మందిరం పక్షాన ట్రస్ట్ సభ్యులు, ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నూతన శ్రీ క్రోధనామ సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఆశించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమం జరిగింది.

## మండల కమిటీ అధ్యక్షులుగా గిరాబోయిన శ్రీశైలం



**మోటకొండూరు, ఏప్రిల్ 7 ఆలేరు నియోజకవర్గం**మోటకొండూరు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ ప్రింటింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు మల్లేష్ హాజరై కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నారు వాటిని కాపాడుకోవడానికి కార్మికులు అంత ఏకమై ఉద్యమించాలని అన్నారు. అనంతరం పెయింటింగ్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది మండల కమిటీ అధ్యక్షులుగా గిరా బోయిన శ్రీశైలం ఉపాధ్యక్షులు బోగారం పాండు పానుగంటి నరేందర్ ప్రధాన కార్యదర్శి కొల్లూరు ప్రభాకర్ సహాయ వడ్డబోయిన కృష్ణ గీరబోయిన సుదర్శన్ కోశాధికారి పల్లె శీను కార్యవర్గ సభ్యులు ఎండి జాంగిర్ పానుగంటి మల్లేష్ కొల్లూరి సంజీవ రేగుపండు జోజప్ప వడ్డబోయిన రాజయ్య అచ్చాలు పల్లె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లి ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

**తుర్కపల్లి ఏప్రిల్ 07** ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలోని



దత్తాయపల్లి గ్రామంలో గల సూరమాంబ సమేత శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో గల వరండాలో గ్రిల్స్ ఏర్పాటుకు దత్తాయిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైరు వెంకటేష్ గౌడ్, చైతన్య దంపతులు 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ ను గౌడ కులస్తుల సమక్షంలో గుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణంలో భాగంగా దేవాలయం చుట్టూ 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ గుడికి అందజేయడం గొప్ప విషయమని గోద కులస్తులతో కలిసి అభినందించారు .ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొండం నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షుడు పాల జమ్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎరుకల స్వామి గౌడ్, గౌడ సంఘం సభ్యులు బాల్ శెట్టి గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్, పాల నరసింహులు గౌడ్, పాల చంద్రయ్య గౌడ్, కొండం బాలయ్య గౌడ్, పాల సత్తయ్య గౌడ్, పాల రమేష్ గౌడ్, పాల హరీష్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.



## నా వంతు సహాయం అంటున్న కోడూరి శివకుమార్

**బచ్చన్నపేట ఏప్రిల్ 7** గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న కోడూరు శివకుమార్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుచణ సిద్ధమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించినారు, ఈ సందర్భంగా కుందారపు యాదగిరి ఏనుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో పార్లమెంట్ కార్యకర్తల సమావేశం



**రాజాపేట ఏప్రిల్ 7**
రాజపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు గారి అధ్యక్షతన పత్రిక సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ అశోక్ గౌడ్ సమావేశంలో మాట్లాడుతూ 11 4 2024 భువనగిరిలో జరిగి పార్లమెంట్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి పాల్గొని భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం 7000మంది కార్యకర్తల తో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల కు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా భారతదేశాన్ని అభివృద్ధిలో ముందు ఉంచడంతోపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి కూలంకషంగా ఈ సమావేశంలో చెప్పడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర మండల్ లాభార్ది ప్రముఖ బూరుగు శేఖర్ రెడ్డి వట్టెం శ్రీకాంత్ ఉపాధ్యక్షులు సాధన బోయిన శంకర్ కార్యదర్శి చింతల కిష్టయ్య శక్తి కేంద్ర ఇన్చార్జ్ లక్ష్మణ్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు జన్న సిద్ధులు దళిత మండల అధ్యక్షులు కోయ ఉపేందర్ బీజేవైఎం టౌన్ ఉపాధ్యక్షులు గోలన్న సురేష్ బూత్ అధ్యక్షులు చిగుళ్ల బీరయ్య బిర్రు సురేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## భారతీయ జనతా పార్టీ రాజాపేట మండలం ఉపాధ్యక్షునిగా పబ్బుజు శ్రీధర్

**రాజాపేట ఏప్రిల్ 7** భారతీయ జనతా పార్టీ రాజాపేట మండలం ఉపాధ్యక్షునిగా పబ్బుజు శ్రీధర్ నియమించినా జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ మరియు మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో
మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర మండల్ లాభార్ది ప్రముఖ బూరుగు శేఖర్ రెడ్డి వట్టెం శ్రీకాంత్ ఉపాధ్యక్షులు సాధన బోయిన శంకర్ కార్యదర్శి చింతల కిష్టయ్య శక్తి కేంద్ర ఇన్చార్జ్ లక్ష్మణ్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు జన్న సిద్ధులు దళిత మండల అధ్యక్షులు కోయ ఉపేందర్ బీజేవైఎం టౌన్ ఉపాధ్యక్షులు గోలన్న సురేష్ బూత్ అధ్యక్షులు చిగుళ్ల బీరయ్య బిర్రు సురేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## కొలిమిగుండ్ల మండలంలో జయహో బీసీ కార్యక్రమం





**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 7,**
కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డి పల్లె, పెట్టికోట, చింతలాయ పల్లె గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు జయహో బీసీ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు కలిసిమెలిసి పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రామేశ్వర్ రెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రవి ప్రకాశ్ రెడ్డి, పెట్టికోట హుస్సేన్ రెడ్డి, నారాయణరెడ్డి, సత్యం రెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, వివేక్ రెడ్డి, అంబటి ప్రకాష్ రెడ్డి, సి ఎస్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రకాళీ శరణం మమమహాదేవ మాస శివరాత్రి మహోత్సవం



**వరంగల్ :** ఫాల్గుణ బహుళ చతుర్దశి మాస శివరాత్రి సందర్భంగా సాయంకాలం 6:30 గంటలకు శ్రీ భద్రకాళీ దేవస్థానంలోని తేజో లింగ శివాలయం శ్రీ భద్రకాళీ సమేత భద్రేశ్వర స్వామివారికి విశేష ఫల పంచామృతాలతో రుద్ర భిషేకాలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించడం జరుగు తుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భద్రకాళీ సమేత భద్రేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కాగలరు

# బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలతో విసిగిపోయిన ప్రజలు

### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల అహంకార పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించారని తెలిపారు. తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభలో మంత్రి సురేఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వందరోజుల పాలనలోనే ఐదు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల తర్వాత మిగతా గ్యారంటీలను అమలు చేసి సంక్షేమ రాజ్యాన్ని స్థాపిస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను కళ్ళారా చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వరుస కడుతుంటే బిఆర్ఎస్ ఖాళీ అవుతున్నదన్న భయం, అసహనంతో కేసీఆర్, కెటిఆర్ నోటికిచ్చినట్లు మాట్లాడుతున్నారని మంత్రి సురేఖ విమర్శించారు. మీడియాలో వస్తున్న ఫోన్ ట్యాపింగ్ వార్తలను ప్రస్తావిస్తే కెటిఆర్ భుజాలు తడుముకుంటూ లీగల్ నోటీసులు పంపాడని అన్నారు. నిన్నటి ప్రెస్ మీట్‌లో కుక్కల కొడుకులు అని తిట్టిన కేసీఆర్... మహిళలను తిట్టినట్లే కదా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అలా తిట్టినందుకు ఆయనకు నోటీసులు ఇవ్వద్దా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలు, నియంతృత్వ పోకడలతో అధికారాన్ని పోగొట్టుకుంటే, తాము ప్రజల విశ్వాసంతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.



చవటలు, దద్దమ్మలు అయిన బిఆర్ఎస్ నాయకులు నోళ్ళు దగ్గర పెట్టుకోవాలని మంత్రి సురేఖ హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా మీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

# ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కి సహాకారం

**: బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే**
**సేజింగ్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం.**
**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ**





**బల్దియా06ఏప్రిల్ 2024 :**
ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ (ఎల్ ఎఫ్ జీ) ఉత్పత్తి కి సహాకారం అందిస్తామని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో దక్షణ కొరియా కు చెందిన సేజింగ్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ల్యాండ్‌ఫిల్ గ్యాస్(ఎల్ ఎఫ్ జీ) విద్యుత్ ఉత్పత్తి ని వివరిస్తూ వేస్ట్-టు-ఎనర్జీ, కార్బన్ క్రెడిట్ అంశాల్లో ప్రత్యేకత కలిగి ఉన్నామని,ల్యాండ్‌ఫిల్ నుండి సేకరించిన ల్యాండ్‌ఫిల్ గ్యాస్‌ను ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుందని, కొరియాలో ఇప్పటికే 13 ఎల్ ఎఫ్ జీ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను విజయవంతం గా పూర్తి చేయడం జరిగిందని,డిజైన్, సేకరణ, నిర్మాణం తో పాటు ఆపరేషన్‌ను ను విజయవంతం గా నిర్వహించామని, చైనా, వియత్నాం, థాయ్‌లాండ్ , ఉజ్బెకిస్తాన్ దేశాలలో ఎల్ఎఫ్‌జి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను నిర్వహించిన అనుభవం ఉందని,ఎల్.ఎఫ్ జీ విద్యుత్ ఉత్పత్తి ద్వారా దుర్వాసన మరియు వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారం లభించడం తో పాటు స్థానికం గా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునని, ఎల్ ఎఫ్ జీ ను వెలికితీసిన తర్వాత మిగిలిన అంత్య ఉత్పన్నాలతో స్థిరీకరించబడిన ల్యాండ్‌ఫిల్ సైట్‌లలో పార్క్, గోల్ఫ్ కోర్స్ మొదలైనవాటిగా ఉపయోగించుకో వచ్చునని వరంగల్‌లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత ఎల్ఎఫ్‌జి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్‌ను చేపట్టడానికి తాము ఆసక్తి గా ఉన్నామని నగరం నుండి సేకరించిన సమాచారాన్ని సమీక్షించడం జరిగిందని తెలిపారు.
ఇట్టి ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహిస్తే, వ్యర్థాల వల్ల ఏర్పడే పర్యావరణ సమస్యలు పరిష్కారం అవడం తో పాటు,విద్యుత్ సరఫరా కుడా ప్రభావవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ రాం పూర్ డంపింగ్ యార్డ్ లో నిల్వ ఉన్న చెత్త వ్యర్దాల నుండి ఎల్ ఎఫ్ జీ విడుదల అవుతుందని,ఇట్టి ప్రాజెక్ట్ ను నిర్వహించడం ద్వారా స్థానికం గా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చునని,ఏర్పడ్డ అంత్య ఉత్పత్తుల ద్వారా గుంతలను పూడ్చవచ్చునని కమీషనర్ తెలిపారు.
అనంతరం దక్షిణ కొరియా ప్రతినిధులు క్షేత్ర స్థాయి లో రాంపూర్ డంప్ యార్డ్ ను పరిశీలించారు.
ఇట్టి కార్యక్రమం లో సేజింగ్ కంపెనీ డైరెక్టర్ డి వై కిమ్ ప్రతినిధి అభిషేక్ రాజ్ తో పాటు సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంజయ్ కుమార్ ఏ ఈ సంతోష్ కుమార్ స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## వల్లాలకు సాహిత్య పురస్కారం



**ఆలేరు, :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భువన భారతి, జిల్లా రచయితలసంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా ఆదివారం ఆలేరు పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు, కవయిత్రి వల్లాల విజయలక్ష్మి కి సాహిత్య పురస్కారం ఆచార్య ఎన్ గోపి అందజేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అవార్డు రావడం చాలా సంతోషమని ఈ అవార్డు తనకు మరింతబాధ్యతను పెంచిందని అన్నారు.సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ, బండి రాజుల శంకర్, మర్రి జయశ్రీ, మహేందర్ జవ్వాజి జిల్లా కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు

## వసూళ్లకు పాల్పడుతున్న విలేకరులపై కేసు




**వరంగల్ :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను బెదిరించి డబ్బుల వసూళ్లకు పాల్పడ్డ ఇద్దరు విలేకరులపై రాయపర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. గత కొంతకాలంగా ఉపాధ్యాయులే టార్గెట్గా వసూళ్లకు పాల్పడ్డ సదరు విలేకరులపై బాధిత ఉపాధ్యాయులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది

## ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**వరంగల్, 7 ఏప్రిల్ 2024:** (ఏప్రిల్ 8 వ తేదీ సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## జిల్లా స్థాయి ఉగాది పురస్కారాల ప్రదానం మరియు కవి సమ్మేళనం

**భువనగిరి,** భువనగిరి ప్రాంతం సాహిత్యానికి ఎంతో పేరు గాంచిందని, ఆ క్రమంలో ఎందరో కవులు జాతీయ స్థాయి గుర్తింపును పొందారని తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ వైస్ ఛాన్సిలర్ డా"ఎన్ గోపి అన్నారు రాయగిరి సోను రాధాక్రిష్ణ ఫంక్షన్ హాలులో భువనభారతి, జిల్లా రచయితల సంయుక్త నిర్వంచాలో జరిగిన ఉగాది పురస్కారాల ప్రదానం, కవి సమ్మేళనం




కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గుని ప్రసంగించారు
పద్మశ్రీ డా"కూరెళ్ల విఠలాభ్య, డా"పెసర వేను గోపాల్,రెడ్డి ఎన్ ఎన్ చారి,డా"కస్తూరి లక్ష్మీ నారాయణ, మోతుకురి నరహరి, కొలుపుల అమరేందర్, భట్టు రామచంద్రయ్య అతికులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివేరా వెంకట రెడ్డి, సోను సీతారాములు, గడ్డం నరసింహారెడ్డి, పెండెం సత్యనారాయణ, డా"చల్లా జయత్రాలకు జీవన సాఫల్య పురస్కారాలు, పాలకుర్తి రామమూర్తి బండిరాసుల శంకర్, పెసరు లింగారెడ్డి, గుమిడెల్లి వెంకన్న వాకిటి రాంరెడ్డి వల్లల విజయలక్ష్మి, మోడె సతయ్యలకు ఉగాది పురస్కారాలు ప్రధానం చేశారు యి కార్యక్రమంలో డా"పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, మెరుగు సాధానందం, జవాజి మహేందర్ , మరి జై శ్రీ, వల్లాల విజయలక్ష్మి పోచం సుజాత కవి సమ్మేళనం లో దాదాపు 60 మంది కవులు పాల్గొని కవితాగా ణం చేశారు

## భువనగిరి జిల్లా స్థాయి ఉగాది పురస్కారాల ప్రదానం మరియు కవి సమ్మేళనం



**భువనగిరి, ఏప్రిల్ 7 :** భువనగిరి ప్రాంతం సాహిత్యానికి ఎంతో పేరు గాంచిందని, ఆ క్రమంలో ఎందరో కవులు జాతీయ స్థాయి గుర్తింపును పొందారని తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ వైస్ ఛాన్సిలర్ డా"ఎన్ గోపి అన్నారు రాయగిరి సోను రాధాక్రిష్ణ ఫంక్షన్ హాలులో భువనభారతి, జిల్లా రచయితల సంయుక్త నిర్వంచాలో జరిగిన ఉగాది పురస్కారాల ప్రదానం, కవి సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు పద్మశ్రీ డా"కూరెళ్ల విఠలాభ్య, డా"పెసర వేను గోపాల్,రెడ్డి ఎన్ ఎన్ చారి,డా"కస్తూరి లక్ష్మీ నారాయణ, మోతుకురి నరహరి, కొలుపుల అమరేందర్, భట్టు రామచంద్రయ్య అతికులుగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వివేరా వెంకట రెడ్డి, సోను సీతారాములు, గడ్డం నరసింహారెడ్డి, జవ్వాజి మహేందర్, పెండెం సత్యనారాయణ, డా"చల్లా జయత్రాలకు జీవన సాఫల్య పురస్కారాలు, పాలకుర్తి రామమూర్తి బండిరాసుల శంకర్, పెసరు లింగారెడ్డి, గుమిడెల్లి వెంకన్న వాకిటి రాంరెడ్డి వల్లల విజయలక్ష్మి, మోడె సతయ్యలకు ఉగాది పురస్కారాలు ప్రధానం చేశారు యి కార్యక్రమంలో డా"పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, మెరుగు సాధానందం సమన్వయం చేశారు కవి సమ్మేళనం లో దాదాపు 60 మంది కవులు పాల్గొని కవితాగణం చేశారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్

### చెరుపల్లి సీతారాములు




**చౌటుప్పల్ ఏప్రిల్ 07**
చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశ అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థిగా కామ్రేడ్ ఎండి జాంగిర్ ని గెలిపించాలని కోరారు అదేవిధంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత రెండు టర్మలు అధికారంలో ఉండి తాను ఎన్నికల్లో ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయక రైతాంగం పై నల్ల చట్టాలు తీసుకొచ్చి వందలాదిమంది రైతుల చావులకు అన్ కారణమయ్యారని అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలపై ఈడి దాడులు సిబిఐ దాడులు నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అవినీతిపరులు బిజెపి పార్టీలో చేరంగనే వారిని నీతిపరులుగా ప్రకటిస్తూ మరియు ఎన్నికల్లో ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో వేలకోట్ల రూపాయల ధనాన్ని అవినీతిపరుల నుండి తీసుకొని ఎన్నికల ముందు నల్లధనాన్ని బయటకు తీస్తానని ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తామని వాగ్దానాలు గుర్తించిన బిజెపి మతోన్మాదం పేరుతో దేశ ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవ్వారి రామేశ్వరి మున్సిపల్ ఫోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య నాయకులు బత్తుల దాసు ఉష్కాగుల శ్రీనివాస్ గోష్క కరుణాకర్ బొడ్డు రాజు గౌడ్ నెల్లికంటి నరసింహ బాతరాజు దశరథ బొమ్మ కంటి కృష్ణ చంద్రయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భగ్గు మంటున్న భానుడు జాగ్రత్త గా ఉండాలి అంటున్న వృక్ష జీవి డాక్టర్ మార్కండేయులు

వేసవికాలం సందర్భంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయని, ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా నోవా మెడికల్ కాలేజ్ డిప్యూటీ సూపరెంటెంట్ డాక్టర్ మార్కండేయులు విజ్ఞప్తి చేశారు. డాక్టర్ మార్కండేయులు మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు

**వడదెబ్బ లక్షణాలు :** చెమట పట్టకపోవడం శరీర ఉష్ణోగ్రత పెరగడం వణుకు పుట్టడం మగత నిద్ర లేదా కలవరింతలు ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి కలగడం

**చేయవలసినవి :** నీరు పళ్ళరసాలు కొబ్బరి నీళ్లు మజ్జిగ ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోండి లేత వర్ణం తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి.

రోజు కనీసం 15 గ్లాసుల నీళ్లు త్రాగాలి పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి, శుభ్రంగా రెండు పూట్ల స్నానం చేయాలి.భోజనం మితంగా చేయాలి ఎండవేల ఇంటిపట్టునే ఉండండి, బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి తీసుకొని వెళ్ళండి.

ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలి.



**చేయకూడనివి:** మందు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదుసూర్యకిరణాలకు వేడిగాలికి గురికారాదు రోడ్లమీద చల్లని, రంగు పానీయాలు త్రాగరాదు రోడ్లమీద అమ్మే కలుషిత ఆహారం తినరాదు మాంసాహారం తగ్గించాలి మద్యం సేవించరాదు ఎండ వేళల్లో శరీరంపై భారం పడు శ్రమగల పనులు చేయరాదు నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులు ధరించరాదు.

**ప్రథమ చికిత్స:** వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి చల్లని నీటిలో ఉంచిన తడిగుడ్డతో శరీరం సాధారణ ఉష్ణోగ్రత స్థాయికి వచ్చేవరకు తుడవాలి ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచాలి మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన ద్రావణం లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం త్రాగించవచ్చు వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదు వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సన్నాహా సభ

**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 7 :-**
సోమవారం రోజున స్థానిక మార్కండేయ కాలనీ ఆర్కే గార్డెన్ దుర్గా నగర్ లో ఉదయం 10:30 నిమిషాలకు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సన్నాహ సభ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో నిర్వహించబడును. ఈ సమావేశంలో మంత్రివర్యులు ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు, ఏఐసీసీ సెక్రటరీ, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, మరియు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరై ఎన్నికలలో వ్యవహరించాల్సిన వ్యూహాలపై దిశ దశలను వివరిస్తూ మార్గదర్శనం చేస్తారు. కావున ఈ యొక్క సమావేశానికి ప్రతి బూత్ నుండి పదిమంది బూత్ కమిటీ సభ్యులు, బూత్ స్థాయి బి ఎల్ ఏ లు మరియు డివిజన్ అధ్యక్షులు డివిజన్ స్థాయి ఎస్సీ బీసీ మైనారిటీ మహిళలకు, యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్లు, కార్పొరేషన్ మరియు జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరని నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ ఖాయం బిజెపి నాయకులు

### శాగ చంద్ర శేఖర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ బూతు కమిటీ లు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 07చౌటుప్పల్**
భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ పరిధిలో నీ 26.27. మరియు 48 బూతులో కమిటీలు ప్రకదించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదిలు గా జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శెంకర్ పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శి బత్తిని జంగయ్య అసంబ్లీ కన్వీనర్ దూడల భూక్షం గౌడ్ జిల్లా ఓబీసి మోర్చ ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమా చారి మున్సిపలు ఫ్లోరు లీడర్ పోలోజు శ్రీధర్ బాబు లు పాల్గొన్నారు 26బూతు అధ్యక్షులు బతరాజు ప్రవీణ్ 27. బూతు ఇటి తాల దామోదర్ రెడ్డి తంగడి పల్లి 48. బూతు కొండపల్లి లింగస్వమి లను ఏకగ్రీవంగా ఏనుకున్నారు ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి కొడారి ఐలయ్య కోశాధికారి ఉదరి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట బిఆర్ఎస్ పార్టీలో లుకలుకలు

### గోడ మీది పిల్లిలా పెద్ద లీడర్లు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 7/**
రామన్నపేట మరియు పరిసర గ్రామా లలో బిఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉన్నది కానీ లీడర్ల మధ్య సమన్వయ లోపం కారణంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమైన ది. ప్రతి గ్రామంలో బలమైన శాఖ ఉంది కానీ వలసదారుల వల్ల పార్టీ పూర్తిస్థాయిలో నాశనం అయ్యింది వారికి మాత్రమే పదవులు వచ్చాయి గత పాలకులు డబ్బులు. ఉన్న వాళ్లకు మాత్రమే పెద్ద.పీట వేశారు .ఉద్యమకారులను ఎవ రు గుర్తించలేదు . త్యాగాలు చేసిన అనేక మంది ఉద్యమకారులు ఉద్యమ ద్రోహుల ముందు తలవ ంచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.పార్టీ కోసం సర్వశక్తుల పోరాడిన నాయకులను గుర్తించలేదు పార్టీకి సంబంధించిన ఎంపీపీ పదవిని కోల్పోవడం లీడర్ల సమన్వయ లోపం కళ్ళముందే. అవిశ్వాసానికి సిద్ధమై ఎంపీపీ పదవిని సునాయాసనంగా పోవడం. ప్రస్తుతం సింగిల్ విండో చైర్మన్ పదవి పై. గురి పెట్టారు తాను తీసుకున్న గోతిలో బిఆర్ఎస్ పార్టీ పడింది ముఖ్యమైన నేతలు అంతా పదవులను కాపాడుకోవడానికి పక్క పార్టీ వైపు చూపులు చూస్తూ ఉన్నారు గతంలో బిఆర్ఎస్ పార్టీకి అధ్యక్షుడు అనే వారు ఉండేవారు గత అసెంబ్లీ ఎన్నికల నుంచి అధ్యక్షుడు అనే వారు లేదు ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా. ముఖ్య నాయకులు వ్యవరిస్తున్నారు .ప్రస్తుతం పార్లమెంట్ ఎన్ని కలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఖ్యామ.మల్లేశం కి పనిచేస్తారో లేదో తెలవదు 20 మంది సర్పంచులు 13 మంది ఎంపీటీసీలు ఉన్న వీరిలో సగానికంటే ఎక్కువ ఇతర పార్టీల వైపు చూస్తున్నారు కేవలం అధికారం కోల్పోవడమే కారణం ఇప్పటికైనా పార్టీ అధిష్టానం మొద్దు నిద్రలో వుంది గత పాలకులు ఎంత అభివృద్ధి చేసినా కానీ ఆచరణలో మాత్రం స్థానిక లీడర్లు పబ్లిసిటీ చేయలేకపోయారు ఇలానే కొనసాగితే పార్టీ మనగాడా కష్టం అవుతుంది .అని కొంతమంది సీనియర్ నాయకులు ఉద్యమకారులు బిఆర్ఎస్ సానుభూతిపరులు ముఖ్య కార్యకర్తలు మదనపడుతునట్లు. సమాచారం.?

## బిజెపి రామగుండం నియోజకవర్గ మండల, నగర వార్డుల అధ్యక్షుల నియామకం



**రామగుండం, ఏప్రిల్ 7:** భారతీయ జనతా పార్టీ రామగుండం మండల జనగామ గ్రామ అధ్యక్షులుగా, కార్పొరేషన్ లోని నార్త్ జోన్ వార్డుల భారతీయ జనతా పార్టీ ఇన్చార్జిగా గుండెబోయిన భూమయ్య యాదవ్ ను నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రామగుండం నియోజకవర్గం లో పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మళ్లీ కేంద్రంలో ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో గుండెబోయిన భూమయ్య యాదవ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## గోపరాజు పల్లి లోమంచినీటి సమస్యను పరిష్కరించాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 7**
వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో 300 కుటుంబాలు. ఉండగా రెండు వాటర్ ప్లాంట్లు ఉండగా తక్కువ సామర్థ్యం గల వాటర్ ప్లాంట్ ను పివి శ్యాంసుందర్రావు ఫౌండేషన్ నుండి పెట్టుకోవడం జరిగింది గతంలో ఉన్న వాటర్ ప్లాంట్ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి విరాళం నుండి వాటర్ ప్లాంట్ నిర్మించుకోవడం జరిగింది అట్టి వాటర్ ప్లాంట్ చెడిపోయి శిథిల అవస్థలో మూడు మాసాల నుండి ఉన్నది గ్రామ సర్పంచ్ కాలపరిమితి అయిపోయిన తర్వాత గ్రామపంచాయతీలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు వర్షాలు తక్కువ పడడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటి సమస్య పెద్ద సమస్యగా ఏర్పడింది అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి అన్నారు. దాతలు సహకారం లేక ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శి మరియు స్పెషల్ ఆఫీసర్లు స్పందించి ప్రతిపాదనలు పంపాలని కోరారు స్థానిక ఎమ్మెల్యే పూర్తిస్థాయిలో స్పందించి ప్రతిపాదనలు తీసుకొని నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం సహకరించాలని ఒక ప్రకటనలో వీరస్వామి కోరారు.

## గ్రామ దేవతల ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్

**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 7 :-**రామగుండం కార్పొరేషన్ లోని 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలోని గ్రామ దేవతలైన పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్, మరియు మేయర్ బంగి అనిల్ కుమార్ ప్రారంభించడం జరిగింది. అనంతరం గ్రామదేవతల పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్ పోచమ్మ అమ్మవారి బోనాల్లో పాల్గొని ప్రజలతో మమేకమై అమ్మవారికి నైవేద్యం సమర్పించిన అనంతరం గ్రామదేవతలైన పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకొని రామగుండం నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రామగుండం నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరుకున్నారు. మొక్కులు చెల్లించుకుంటున్న భక్తుల కోరికలు నెరవేర్చాలని ఆ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ విభాగం నాయకురాలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని కలిసిన ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ అధ్యక్షులు తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 07 చౌటుప్పల్**
కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ తన ఆఫీసులో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆర్టిఐ తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్ మరియు టిపిసిసి ఓ బి సి సెల్ తిరుపతి రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కీలకంగా పనిచేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 7**



భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం అర్వపల్లి మండలం పరిధిలోని అడవివేముల గ్రామంలో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ మరియు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి . సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మరియు జిల్లా నాయకులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా నకిరేకల్ మండలం కడపర్తి నుండి జాజిరెడ్డిగూడెం మండలం అడవిముల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

## రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

### రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

**రాజపేట ఏప్రిల్ 7/** రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ సహకారంతో బొడ్రాయి వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరిగింది. రాజపేట మండలం కుర్రారం గ్రామంలో ఆదివారం రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ తండ్రి రంగారెడ్డి జ్ఞాపకంతో గ్రామ పంచాయతీ బొడ్రాయి చుట్టూ సీసీ రోడ్డు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బూరు రమేష్ మాట్లాడుతూ రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ అయిన తండ్రి రంగారెడ్డి కుర్రారం గ్రామ పంచాయతీకి దుర్గమ్మ గుడి నిర్మాణం కు స్థలమును ఇవ్వడం జరిగింది మరియు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మరియు పాండవుల బసవయ్య మాట్లాడుతూ రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ ను అడగగానే ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో సిసి రోడ్డు నిర్మాణము కొరకు సుమారు 1,00,000/-లక్ష రూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది. వారికి మా గ్రామ పంచాయతీ తరపున రావి కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి మైపాల్ రెడ్డి బ్రదర్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూరుగు రమేష్, పాండవుల బసవయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎర్రగుంట సునీల్, సింగల్ ఎండ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, నంద ఐలయ్య, రాపోలు మోహన్ రెడ్డి, రావుల బాలయ్య, మాజీ సర్పంచ్ చంద్రయ్య, పాండవుల ప్రభాకర్, రాపోలు మల్లారెడ్డి తరిగొప్పుల యాదగిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### సభావత్ గోవర్ధన్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 07 చౌటుప్పల్ న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి సభవత్ గోవర్ధన్ ల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సాయశక్తుల కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.


# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మామానసపుత్రులలో ఒకడుడు.
ఇతని పుత్రుఉడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన భృగువు బ్రహ్మ హృథయ స్థానం నుండి జన్మించెను
ఇదికాక ఇతనికి ఖ్యాతివలన ధాత, విధాత అని ఇరువురు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుఉడు, విధాతకు ప్రాణుఉడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుఉడు. వేదశిరుని కొడుకు ఉశేనస్సు. మృకండుని కొడుకు మార్కండేయుఉడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యారుఇతఉడు భాగీరథీ దక్షిణతీరమున మహాపద్మము అనియెడు పురమునందు ఉండెనుఅతని భార్య పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్ళొస్తాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహోత్రానికి అవసరమిన సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హోమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవున్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు యోచించి
చివరికి నిజమ చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు.
పులోముడు ఆమెను పెళ్ళి కాకముందు ప్రేమిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను చెరబట్టాలని నిశ్చయించి
పేద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోమున్ని చూడగానె, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగిందంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగుగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని పలుకగా భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకునివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తెసుకెళ్ళలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హోమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి
"ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకునివే,
కానీ నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తూండు"
అని చెప్పగా అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యక మక్షరం!
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయం!!
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవగతమవుతున్నది
తన తపఃశక్తిచే తన పాదమునఒక నేత్రం మొలిచేలా చేసుకున్నమహా విశిష్టత కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
ఆందువల్ల త్రిమూర్తులను పరీక్ష జేయగల కార్యమాయన మాత్రమే నిర్వర్తింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపినచో పని చక్కబడును" అని ఏకీభవించిన వారయి వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై బెట్టిన దుష్కర కార్యసాధనకై వారి వద్ద శెలవు గైకొని వెడలినాడు..
నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరికాక్ష గోవిందాబీ
గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.
శ్రీవేంకటేశ్వరునిదివ్య లీలల లో మరికొన్ని తదుపరి సంపుటిలో తెలుసుకుందాం.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్టాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

### ఇంద్రకీలాద్రి స్థలపురాణం

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

### దర్శన సమయాలు

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.
దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో కృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.
అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.
రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్తృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ- ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# కాలభైరవుడు ఎవరు? శివాలయం బయట ఎందుకు ఉంటాడు?

**కాలభైరవుడిని పరమేశ్వరుడి పరిపూర్ణ అవతారంగా భావిస్తారు. బ్రహ్మవిష్ణువులను ఆవహించిన అజ్ఞానాన్ని తొలగించడానికి రుద్రుడి భృకుటిలోంచి పుట్టిన ఆ మహాశక్తిమంతుడు... దుష్టశిక్షకుడిగా, గ్రహపీడల్ని తొలగించే దేవుడిగా పూజలు అందుకుంటున్నాడు. వారణాసికి కాలభైరవుడే క్షేత్రపాలకుడు.**



**భైరవః పూర్ణ రూపోహి శంకరస్యపరాత్మనః**
**మూఢాస్తంవై నజానంతి మోహితాశ్శివమాయయా**

.అంటుంది శతరుద్రసంహితం. శివపురాణమూ, కాశీఖండమూ కాలభైరవుడి గొప్పదనాన్ని కొనియాడాయి. భైరవుడిని స్మరించుకోవడానికైనా ఓ యోగం ఉండాలంటారు. పక్కనే కాలభైరవక్షేత్రం ఉన్నా చాలా సందర్భాల్లో మనం పట్టించుకోం. లోపలికెళ్లాలన్న ఆలోచనా రాదు. అందుకో కారణం ఉందంటారు ఆధ్యాత్మికవేత్తలు. పరమశివుడు మనల్ని ఓరకమైన మాయాలో పడేస్తాడట. దీంతో... కాలభైరవుడి మహత్తును అర్థం చేసుకోలేకపోతామట. ఆ మాయాపొర తొలగిననాడు... పరమేశ్వరుడి పూర్ణాంశ అయిన కాలభైరవుడు కళ్ళెదుట దర్శనమిస్తాడు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలూ, అపమృత్యు గండాలూ తొలగిపోతాయనీ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనీ మంత్రశాస్త్రం చెబుతోంది. కాశీ మహానగరం, ఉజ్జయిని తదితర ప్రాచీన క్షేత్రాల్లో కాలభైరవుడి ఆలయాలున్నాయి.

### ఎవరీ కాలభైరవుడు...

శివపురాణంలో కాలభైరవ వృత్తాంతం ఉంది. ఓసారి మహర్షులకు ఈశ్వర తత్వాన్ని అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస కలిగింది. ఎవరు చెబుతారా అని ఆలోచించారు. సృష్టికర్తను మించిన బ్రహ్మజ్ఞాని ఎవరుంటారు? నేరుగా బ్రహ్మ తపస్సు చేసుకుంటున్న మేరు పర్వతానికి వెళ్లారు. బ్రహ్మదేవుడు కూడా ఆ నిగూఢ రహస్యాన్ని తప్పక బోధిస్తానని మాటిచ్చాడు. అంతలోనే...సృష్టికర్త చుట్టూ ఓ మాయాపొరను సృష్టించాడు పరమేశ్వరుడు. దీంతో, మనసులో ఏ మూలనో ఉన్న అహంకారం బయటికొచ్చింది. 'పిచ్చి మహర్షులూ! పరమతత్వం గురించి చెప్పేదేముంది? నేనే ఆ మహాతత్వాన్ని. స్వయంభువును నేను. విధాతను నేను. సృష్టిస్థితిలయ కారకుడినీ నేను. మీ ప్రశ్నకు జవాబు కూడా నేనే..' అంటూ ప్రగల్భాలు పలికాడు. అక్కడే ఉన్న విష్ణుమూర్తికి ఆ మాటలు వినిపించాయి. మాయకే మాయలు నేర్పగలిగిన విష్ణుమూర్తిని కూడా మాయాపొర కమ్మేసింది. 'కాదుకాదు...నేనే గొప్ప' అంటూ వాదానికి దిగాడు. ఇద్దరూ కలసి వేదాల దగ్గరికెళ్లారు. వేదాలు పురుషరూపాన్ని ధరించి 'యదంతస్థాని భూతాని యత్సర్వం ప్రవర్తరే...' - సకల ప్రాణుల్నీ తనలో లీనం చేసుకున్నవాడైన రుద్రుడే పరమతత్వం అంటూ ఆ వేదపురుషుడు పరమేశ్వరుడిని కొనియాడాడు. ఓంకారం కూడా శివుడే సర్వేశ్వరుడని నిర్ధారించింది. అంతలోనే...దివ్యతేజస్సుతో ముక్కంటి ప్రత్యక్షం అయ్యాడు. ఆ ఆకారాన్ని చూసి బ్రహ్మ ఐదో తల ఫక్కున నవ్వింది. దీంతో శివుడు ఆగ్రహంతో వూగిపోయాడు. భృకుటి ముడిపడింది. అందులోంచి భయంకరమైన ఆకారంతో ఓ కాలపురుషుడు ఆవిర్భవించాడు. అతడే కాలభైరవుడు. భయంకరంగా ఉంటాడు కాబట్టి భైరవుడన్న పేరొచ్చింది. పాపాల్ని పరిహరించేవాడిగా 'పాపభక్షు' అయ్యాడు. కాలభైరవుడికి కాశీనగరం మీద ఆధిపత్యాన్ని ప్రసాదించాడు మహాదేవుడు. శివుడి ఆదేశాన్ని అనుసరించి ...తన వేలిగోటితో బ్రహ్మ ఐదో తలను తెగ నరికేశాడు కాలభైరవుడు. కానీ, ఆ తల కిందపడిపోకుండా భైరవుడి చేతికి అంటుకుపోయింది. అంతలోనే విష్ణువు చుట్టూ తిరుగుతున్న మాయ కూడా తొలగింది. శివతత్వాన్ని నోరారా మెచ్చుకున్నాడు. దీంతో, నాగభూషణుడు శాంతించి విష్ణుమూర్తిని ఆలింగనం చేసుకున్నాడు. చేతికి అంటుకున్న బ్రహ్మకపాలాన్ని మాత్రం కాలభైరవుడు వదిలించుకోలేకపోయాడు. ముల్లోకాలూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కాశీనగరంలో కాలుపెట్టగానే, మహాద్భుతం జరిగినట్టు...కపాలం వూడిపడింది. దీంతో కాలభైరవుడు ఆనంద తాండవం చేశాడు. కాశీక్షేత్రంలోని ఆ ప్రాంతమే 'కపాలమోచన' దివ్యతీర్థంగా ప్రసిద్ధమైంది. ఇక్కడ పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. ఈ తీర్థానికి ఎదురుగా కాలభైరవుడు కొలువుదీరాడు. స్థానికులు 'లాట్ భైరవ' అని పిలుచుకుంటారు. ఈ క్షేత్రంలో మహాభైరవాష్టమిని ఘనంగా జరుపుతారు. కార్తికమాసంలోని కృష్ణపక్ష అష్టమినే...కాలాష్టమిగా, కాలభైరవ జయంతిగా జరుపుకుంటారు. మార్గశిర కృష్ణపక్ష అష్టమిని మహాభైరవాష్టమిగా నిర్వహించుకునే వారూ ఉన్నారు. ఆ రోజు కాలభైరవుడి సన్నిధిలో జాగరణ చేస్తారు.
పరమశివుడి ఆదేశం ప్రకారం...కాలభైరవుడే కాశీ క్షేత్రాధిపతి. ఏ ఆలయానికి వెళ్లినా ముందుగా క్షేత్ర పాలకుడిని సందర్శించుకోవడం ఆచారం. ఇక్కడ అష్టభైరవుల ఆలయాలున్నాయి. విశ్వనాథుడి ఆలయానికి కొద్దిదూరంలో కాలభైరవమూర్తి దర్శనమిస్తాడు. రకరకాల భయాలతో బాధపడేవారు ఇక్కడ రక్షరేకులు కట్టించుకుంటారు. దేవుడికి నైవేద్యంగా మద్యాన్ని సమర్పించడం ఈ క్షేత్ర ప్రత్యేకత. మణికర్ణికాఘాట్ ప్రాంతంలో కాలభైరవుడిని మశాన్ (శ్మశాన)బాబాగా కొలుస్తారు. ఉజ్జయినిలో వెలసిన కాలభైరవుడు కూడా మహాశక్తిమంతుడని భక్తుల విశ్వాసం. దిల్లీ నగరంలోనూ కాలభైరవ క్షేత్రం ఒకటుంది.



## ఖిలాడి బ్యూటీకి గుంటూరు కారం ఐటెం..!

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో రూపొందుతున్న గుంటూరు కారం సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమా లో హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుండా, రెండో హీరోయిన్ గా మీనాక్షి చౌదరి నటిస్తున్నట్లు ఇప్పటికే అధికారికంగా క్లారిటీ ఇవ్వడం జరిగింది. ఇక గుంటూరు కారం సినిమాలో ఒక మాస్ ఐటెం సాంగ్ ఉంటుందని మొదటి నుంచి కూడా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించాల్సిన పూజా హెగ్డే ఛాన్స్ మిస్ చేసుకున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఛాన్స్ మిస్ చేసుకున్న పూజా హెగ్డే కి ఐటం సాంగ్ ని చేసే ఛాన్స్ ఇస్తారనే వార్తలు వచ్చాయి. గుంటూరు కారం లో పూజా హెగ్డే ఐటెం సాంగ్ చేయడం లేదని.. ఆ పాటలో ఖిలాడి బ్యూటీ డింపుల్ హయతి కనిపించబోతుందని యూనిట్ సభ్యుల ద్వారా విశ్వసనీయ సమాచారం అందుతోంది. ఐటం సాంగ్స్ కి డింపుల్ పెట్టింది పేరు అన్నట్లుగా ఈ మధ్య కాలంలో మారింది. అందుకే త్రివిక్రమ్ ఆమెను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. థమన్ స్వరపర్చిన మాస్ ఐటం సాంగ్ లో మహేష్ బాబు మరియు డింపుల్ హయతి ల డాన్స్ సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉంటుందని యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. సంక్రాంతికి రాబోతున్న అన్ని సినిమాల్లోకి గుంటూరు కారం సినిమాకు ఎక్కువ హైప్ క్రియేట్ అయ్యింది. అందుకే ఏ విషయంలో కూడా ఛాన్స్ తీసుకోకుండా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో గతంలో వచ్చిన అతడు మరియు ఖలేజా సినిమాల ఫలితాలు నిరాశ పరిచిన కూడా.. ఇన్నాళ్ల తర్వాత వీరి కాంబోలో రాబోతున్న సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అలాంటి క్రేజీ సినిమాలో డింపుల్ హయతి ఐటం సాంగ్ చేయబోతున్న నేపథ్యంలో ఆమె కెరీర్ కచ్చితంగా యూటర్న్ తీసుకునే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది.





## మరీ ఇంత అందంగా ఉంటే ఎట్లా రాధిక

మెహబూబా సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శెట్టి. మొదటి సినిమా నిరాశ పరిచినా కూడా సందీప్ కిషన్ తో కలిసి గల్లీ రౌడీ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ తర్వాత అఖిల్ అక్కినేని హీరోగా నటించిన మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. మొటి మూడు సినిమాలు కూడా నిరాశ పరిచిన కూడా అదృష్టం కొద్ది డీజే టిల్లు సినిమాతో ఈ అమ్మడికి సూపర్ హిట్ దక్కింది. ఆ సినిమాలో ఈమె పోషించిన రాధిక పాత్ర ను ఇప్పటికి జనాలు తలుచుకుంటూ ఉన్నారు అంటే ఆ పాత్ర ఎంతగా హిట్ అయిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అంతకు మించిన జోరును కనబర్చుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందమైన ఔట్ ఫిట్ లో చాలా అందంగా కనిపిస్తూ కుర్రకారుకు మత్తెక్కిస్తోంది. అన్ని వర్గాల వారిని ఈ అమ్మడు అలరిస్తూ ఉంది. సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే ఫోటోలు వీడియోలు బోల్డ్ నెస్ లో శృతి మించకుండా, ఒక మోస్తరు అన్నట్లుగా ఉంటూనే చాలా అందంగా రాధిక అలియాస్ నేహా శెట్టి కనిపిస్తోంది. ఈ రేంజ్ లో అందంగా సింపుల్ గా కనిపించడం కేవలం ఈ అమ్మడికే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## రెడ్ హాట్ చెమటలు పట్టిస్తోన్న మాళవిక

ముంబై బ్యూటీ మాళవికా మోహనన్ టాలీవుడ్ లో ఇంకా లాంచ్ అవ్వలేదు. కానీ అమ్మడు ఇన్ స్టా అభిమా నులు బాగా సుపరిచితురాలే. ఎప్పటికప్పుడు సెగలు పుట్టించే ఫోటోలతో కుర్రాళ్లని ఆకర్షిస్తుంది. నాలో వేడిని చూడండి అంటూ మత్తెక్కించే భంగిమలతో కనికట్టు చేసేస్తుంది. తాజాగా మరో హాట్ ఫోటోతో నెట్టింట రచ్చ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా అమ్మడు టోన్డ్ బాడీ లుక్ లో మంటలు పుట్టించే పని పెట్టింది. ఆయిల్ పూసిన శరీరంపై ఎరుపు వర్ణం ఔట్ ఫిట్ ధరించి...తడిచిన కురుల్ని అలా గాలికి వదిలేసి? సొగసు చూడతరమా? అనిపిస్తుంది. ఇక అమ్మడి కిల్లర్ లుక్ కి అయితే స్టన్ అవ్వాల్సిందే. ఆ రేంజ్ లో మత్తెక్కించేస్తోంది. టాప్ టూ బాటమ్ అమ్మడు స్కిన్ షోతో 360 డిగ్రీస్ లో ఆకట్టుకుంటుంది. ప్రస్తుత ఈఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. కుర్రకారు హాట్ కామెంట్లకు ఏమాత్రం కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. టాలీవుడ్ డెబ్యూ కి ముందే సొగసరి తెలుగింట ఫేమస్ అయిపో తుంది. సినిమాలు చేసి సక్సెస్ అయితే ఫాలోయింగ్ ఇంకే రేంజ్ లో ఉంటుందో ఊహకే అందదు. ఈ బ్యూటీ తొలుత మాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. అటుపై కన్నడ..హిందీలోనూ సినిమాలు చేసింది. అయితే పేరొచ్చింది మాత్రం కోలీవుడ్ చిత్రాలతోనే. తొలుత సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన %--%పేట%--% లో ఛాన్స్ అందుకుంది. ఆ తర్వాత విజయ్ నటించిన %--%మాస్టర్%-- మూవీలో విభిన్న పాత్రలో కనిపించింది. కానీ రెండు సినిమాలు అమ్మడికి అనుకున్నంత గుర్తింపును తీసుకురాలేదు. స్టార్ హీరోల చిత్రాల్లో భాగమై అన్న ఇమేజ్ తప్ప సక్సెస్ పడలేదు. ఈనేపథ్యంలో సక్సెస్ సైతం అంతే అనివార్యమైంది. అయితే లక్కీగా చియాన్ విక్రమ్ సరసన ప్రతిష్టాత్మక చిత్రం %--%తంగలాన్%--% లో ఛాన్స్ అందుకుంది. ఆశలన్నీ ఈ సినిమాపైనే ఉన్నాయి. ఈ సినిమాపై భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com